చౌదర్‌పల్లిలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

వంగూరు, ఫిబ్రవరి 4 : గ్రామాలను అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఆదివారం పంచాయతీ భవన ప్రహరీ కోసం, పాఠశాలలో వంటగది నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, త్వరలో రూ.500కే సిలిండర్‌తో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. అంతకు ముందు గ్రామ యువకులకు వాలీబాల్, క్రికెట్‌కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నకిష్టమ్మ, ఎంపీటీసీ రమేశ్‌గౌడ్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, యాదగిరిరావు, పరశురాములు, శంకర్, నారాయణ్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, తిరుమలయ్య, మధుకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్యంలోనే ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 4 : బాల్యంలోనే చిన్నారులకు ఆధ్మాత్మిక భావాలు, చింతన అలవర్చుకోవడం ద్వారా బాలలు సన్మార్గంలో పయనిస్తారని సత్యసాయి బాలవికాస్ నిర్వాహకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని షిరిడీసాయి, సత్యసాయి ప్రశాంతి సన్నిదిలో బాలవికాస్ చిన్నారులతో తండులార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయి గాయిత్రి మంత్రాన్ని 108 పర్యాయాలు జపిస్తూ పూజలు నిర్వహించారు. చిన్నారులలో ఆధ్మాత్మిక భావాలతో ఆనందంగా గడపడటంతో పాటు విజ్ఞాన వంతులుగా మారుతారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాల వికాస్ నిర్వాహకులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

తండులార్చన కార్యక్రమంని ర్వహిస్తున్న బాలవికాస్ చిన్నారులు

ప్రశాంతంగా గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష

పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

లింగాల, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని ఎస్సీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గురుకుల ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్ష ప్రశాతంగా ముగిసింది. ఈ సం దర్భంగా ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ మొత్తం 456 మంది విద్యార్థులకు గానూ 444 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 145 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ అకుల్ తెలిపారు.

కేంద్రానిది దళిత వ్యతిరేక బడ్జెట్

ఆందోళనలో మాట్లాడుతున్న అంతటి కాశన్న

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 4: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దళిత వ్యతిరేకంగా ఉందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీ అన్నారు. బడ్జెట్‌లో దళితులకు ఎలాంటి లాభం కలిగించే అంశాలు పొందుపర్చలేదన్నారు. దళితుల ప్రత్యక్ష ప్రయోజనాల కోసం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు విద్య,వైద్యం,ఇండ్లు,ఉపాధి, విదేశీ చదువులకు ఆర్థిక సాయం కల్పించాలన్నారు. దళిత వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోదీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, మధు, శివరాం, నర్సింహ, మల్లేశ్ పాల్గొన్నారు.

8న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం

అచ్చంపేట, ఫిబ్రవరి 4: పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో ఈనెల 8న ఉదయం 10గంటలకు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు కవి, గాయకులు జక్కాగోపాల్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319429-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగం

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 4: ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మున్నూరు ఫంక్షన్‌హాల్‌లో కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కరాటే మనిషి ఆలోచనా విధానాలను మారుస్తుందని, సెల్ఫ్ కంట్రోల్ స్కిల్స్ పెగుతాయన్నారు. ముఖ్యంగా కరాటే బాలికలు, మహిళలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కరాటే వల్ల ప్రతి ఒక్కరూ ధైర్యంగా, ధృడంగా తయారవుతారన్నారు. ఈ సందర్భంగా ఆత్మస్వీయరక్షణ కలుగుతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సీతారాంనాయక్, టేక్‌హుడో తైక్వాండో జిల్లా అధ్యక్షుడు తెప్ప శ్రీను, కార్యదర్శి రవికుమార్, ట్రెజరర్ స్వాతి, మాస్టర్లు రామకృష్ణ, వెంకటస్వామి, చందు, భానుప్రకాశ్, శ్రీను, పరమేశ్, అశోక్, శ్రీనివాసులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలి

- గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిచ్యానాయక్



ఎన్నికైనస ంఘం అధ్యక్ష,కా ర్యదర్శులు

అచ్చంపేట, ఫిబ్రవరి 4: నియోజకవర్గంలోని గిరిజనుల అభ్యున్నతికి పార్టీలకతీతంగా పనిచేయాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిచ్యానాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసీరాం, జయరాం గురుస్వామి అన్నారు. ఆదివారం అచ్చంపేటలోని గిరిజన భవనంలో గిరిజన సేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాలుకాలో సంఘం బలోపేతం, నూతన కార్యవర్గం ఎన్నిక, సేవాలాల్ జయంతి ఉత్సవాలు, ఉద్యోగులు, యువజన, మహిళ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. ముందుగా మృతి చెందిన గిరిజన సేవాసంఘం, ఉద్యోగ సంఘం నాయకులకు నివాళులర్పించారు. అనంతరం గిరిజన సేవా సంఘం తాలూకా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అచ్చంపేట మండలం దర్గాతండా మాజీ సర్పంచ్ లచ్చునాయక్, ప్రధానకార్యదర్శిగా పదర మండలం జ్యోతినాయక్‌తండాకు చెందిన ధగ్నానాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈనెల 11న పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. తాలుకాలో గిరిజనులకు ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి పనిచేయాలన్నారు. అ చ్చంపేటలో సేవాలాల్ మందిరం నిర్మాణం కో సం కృషి చేయాలన్నారు. వచ్చే ఆదివారం గిరిజన ఉద్యోగుల సంఘం, యువజన సంఘం, మహిళ కార్యవర్గాన్ని ఎన్నుకుందామని తీర్మా ణం చేశారు. అనంతరం గిరిజన సేవా సంఘం తాకా నూతన, మాజీ అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు రాంబాబు, మంత్రియానాయక్, నాయకులు బాణాల రాములునాయక్, ధర్మానాయక్, శంకర్‌రాథోడ్, శ్రీరాం, రాములు, హతిరాం, లింగాల రాజు, రాందాస్, మోతిరాం, డీటీనాయక్, పాండు, గోపాల్, తులసీరాం, బ్యాంకు హన్మంతు, రూప్ల, వసురాం, శ్రీనునాయక్, చత్రునాయక్, సంతోష్, రాజ్‌గోపాల్, నాగ,దశరథం, హరికృష్ణ, పర్వతాలుపాల్గొన్నారు.

విద్యారంగం, ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్నరా ష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 4 : రాష్ట్రంలో ప్రభుత్వ విద్యరంగం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై జాతీయ జెండా, యూటీఎఫ్ జెండాలను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ కోర్టు వివాదాల కారణంగా ఇవి ఆగిపోయాయని,ప్రభుత్వం వెంటనే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు తగ్గించడం వెనుక కుట్ర దాగుందన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన నూతన విద్యావిధానంతో కార్పొరేట్లకు ప్రయోజనం కల్గుతుందని,దీనిపై కేరళ,కర్ణాటక,తమిళనాడు తరహాలో తెలంగాణ ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, కృష్ణ, శ్రీధర్‌శర్మ, శ్రీనివాస్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయానికి కలశాల బహూకరణ

కలశాలు బహూకరిస్తున్న దృశ్యం

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 4: నాయినోనిపల్లి మైసమ్మ ఆలయానికి మహాసముద్రం గ్రామానికి చెందిన వెంకటేశ్‌గౌడ్ రూ.లక్ష విలువ గల కలశాలను ఆదివారం బహూకరించారు. అనంతరం ఆలయచైర్మన్ శ్రీనివాసులు, మారుతిరావు, జగన్‌లను సన్మానించారు. అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహ పాల్గొన్నారు.

16న సార్వత్రిక సమ్మె

సమావేశంలో మాట్లాడుతున్నసీ పీఐనా యకుడున ర్సింహ

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 4: పేదల జీవనోపాధిపై అనాగరిక దాడులు చేస్తున్న మోదీ ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ, సీఐటీయూ నాయకుడు ఆర్.శ్రీనివాసులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కార్మిక, ఉద్యోగ, రైతుసంఘాల ఐక్య కాకర్యాచరణ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లుగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44చట్టాలను విభజించి నాలుగు కోడ్లుగా కుదించి కార్పొరేట్లకు తాకట్టు పెట్టిందన్నారు. మోదీ విధానాలను నిరసిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సమ్మెలో కార్మికులు, కర్షకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మారేడు శివశంకర్, శ్రీనివాసులు, శంకరయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

కూతురును కడతేర్చిన తండ్రి

శశికళ(ఫైల్)

బిజినేపల్లి, ఫిబ్రవరి 4 : కన్న తండ్రి సొంత కూ తురిని గొంతు ను లిమి హత్య చేసిన ఘటన ఆ దివా రం వెలుగులో కి వచ్చింది. పోలీసుల కథనం మేర కు.. రాంరెడ్డిపల్లికి చెందిన తిరుపతయ్య, కీ మ్యా తండాకు చెం దిన శివలీలను రెం డేండ్ల కిందట వి వాహం చేసుకోగా.. వీ రికి శశికళ అనే 14 నెలల కూతురు ఉన్నది. కొంత కా లంగా భార్యాభర్తలు తరచూ గొడవ పడుతున్నారు. తిరుపతయ్య భార్య శివలీలను తీవ్రంగా అనుమానిస్తూ ఉండేవాడు. దీంతో భార్య అలిగి హైదరాబాద్ కు వెళ్లింది. భార్యను తీసుకురావడానికి వెళ్లిన ఆయన తమ ఊరికి వెళ్దామని కోరగా.. అందుకు ఆమె నిరాకరించింది. అయితే కూతురును తనతో పంపించాలని వాదించగా చిన్నారిని తిరుపతయ్యతో పంపించింది. కాగా శంషాబాద్ ప్రాంతం వరకు వచ్చి అక్కడ మద్యం తాగిన తిరుపతయ్య తన భార్య మీద కో పంతో చిన్నారిని గొంతు నులిమి చంపాడు. అక్కడి నుంచి నేరుగా బిజినేపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. భార్య శివలీల ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గోపాల్‌నాయక్ వెల్లడించారు.

నేడు చెక్కుల పంపిణీ

బల్మూరు, ఫిబ్రవరి 4: అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సోమవారం మండలంలోని కల్యాణల క్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తాసీల్దార్ సలీ మొద్దీన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.

గజవాహనంపై పబ్బతి ఆంజనేయుడు

గజవాహన సేవలో స్వామివారు

ఊర్కొండ, ఫిబ్రవరి 4 : ఊర్కొండపేట పబ్బతి అంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామి వారు గజవాహన సేవలతో పాటు ఉదయం నుంచి అ ర్చ కులచే స్వామి వారికి పంచసూక్తులచే నా మా ర్చనలతో పూజలు అందుకున్నారు. స్వా మి వారి ఉత్సవాలు రెండో రోజు భక్తుతో ఆల య ప్రాంగణం కిక్కిరిసింది. సుమారు 150 పైగా భక్తులు సత్యనారాయణస్వామి వ్ర తా లు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ పాలక మండలి సభ్యులో, ఎంపీటీసీలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు..

ప్రమాదభరితంగాగే ట్‌వాల్స్

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 4: పట్టణంలో పలు రహదారులపై గేట్ వాల్వ్‌లు ప్రమాదభరితంగా మారాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డుపై గేట్‌వాల్వ్‌పై సిమెంట్ కప్పులు శిథిలం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయంటున్నారు. పట్టణం లోని కోర్టు వీధిలో షిర్డీసాయి మందిరం ఎదుట ప్రధాన రోడ్డు మధ్య, అలాగే ఆర్డీవో కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద రోడ్డు మధ్యలో తాగునీటి పైప్‌లైన్ గేట్‌వాల్వ్ పైకప్పులు శిథిలమై ఇనుప ఊచలు తేలి ప్రమాదకరంగా మారాయంటున్నారు. ప్రమాదకరంగా మారిన గేట్‌వాల్వ్‌ల పైకప్పులను మార్చకుండా మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా నాపరాళ్లు ఉంచి చేతులు దులుపుకొంటున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన గేట్‌వాల్వ్‌ల పైకప్పులు అమర్చి ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కోర్టువీధిలో రోడ్డు పై గేట్‌వాల్వ్ పై ఉంచిన నాపరాయిబండ,రాళ్లు

ఆర్డీవో కార్యాలయంప క్కనన డిరోడ్డు పై గేట్‌వాల్వ్ దుస్థితి

నేటి నుంచి ఈవీఎంల తనిఖీ

నాగర్‌కర్నూల్ , ఫిబ్రవరి 4: రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నుంచి 14వ తేదీ వరకు ఈవీఎంల తొలిదశ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాంలో రాజకీయ పార్టీల సమక్షంలో తనిఖీలు ఉంటాయన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నుంచి ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈసీఐ ప్రతినిధులచే ఈవీఎం, వీవీప్యాట్ల మొదటి దశ తనిఖీలు జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల ఈవీఎంల తనిఖీ ముందుగా ఉంటుందన్నారు. నాగర్‌కర్నూల్ ఈవీఎంలకు సంబంధించి అసెంబ్లీ ఎన్నికల్లో అఫిడవిట్ కేసు కోర్టులో ఉన్నందున తదుపరి ఆదేశాలతో తనిఖీలు ఉంటాయన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు విధిగా హాజరై తనిఖీలకు సహకరించాలని పేర్కొన్నారు.

ఎస్సైకి సన్మానం

ఎస్సైని సన్మానిస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 4 : ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మాధవరెడ్డిని బుధవారం బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో యువ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో సన్మానించారు. కార్యక్రమంలో భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు కిశోర్, రామకృష్ణ, శేఖర్‌గౌడ్, పరశురాం పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ పరీక్ష తేదీల్లో మార్పు

కొల్లాపూర్, ఫిబ్రవరి 4 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వితీయ, తృతీయ సంవత్సరం పరీక్ష తేదీలు మారినట్లు కోఆర్డినేటర్ డా.రమేశ్‌కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. తృతీయ సంవత్సరం ఐదో సెమిస్టర్ పరీక్షలు ఈనెల 26 నుంచి మార్చి 2వ తేదీ వరకు, ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్ పరీక్ష మార్చి 5వ తేదీ నుంచి 12 వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. మారిన పరీక్ష తేదీలను విద్యార్థులు గమనించాలని పేర్కొన్నారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

కోడేరు ఫిబ్రవరి 4: మండల కేంద్రానికి చెందిన పొడేండ్ల రమేశ్ (29) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు దూరెడ్డి సురేందర్‌రెడ్డి, దూరెడ్డి రవీందర్‌రెడ్డి, చలపతిరావు బాధిత ఉటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట జగదీశ్వర్‌రావు, ఆదిరాజు, బద్దుల నిరంజన్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

వంగూరు, ఫిబ్రవరి 4 : మండలంలోని గాజర గ్రామంలో చింతకుంట్ల నిరంజన్ అనారోగ్యానికి గురై మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత శ్రీపతిరావు ఆదివారం కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు సైదులు, నాయకులు నిరంజన్, మల్లేశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఆర్థికసాయంఅం దజేస్తున్న గౌడ సంఘం నాయకులు

ఊర్కొండ, ఫిబ్రవరి 4 : మండలంలోని ఊర్కొండపేటకు చెందిన రవీందర్‌గౌడ్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తాలూకా గౌడసంఘం నాయకులు ఆదివారం కుటుంబానికి రూ.5వేలు, మండల గౌడ సంఘం తరపున రూ.5వేలు అందజేశారు. వారితో పాటు మండల బీఆర్ఎస్ నాయకులు కరాటే, కబడ్డీ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి రూ.5 వేలు ఆర్థికసాయం తన అనుచరులతో పంపించారు. కార్యక్రమంలో కల్వకుర్తి గౌడ సంఘం యువజన అధ్యక్షుడు రుక్కల్ గౌడ్, రవిగౌడు,అనిల్‌గౌడు పాల్గొన్నారు.

టీఎన్‌పీఎస్ అధ్యక్షుడిగా మల్లయ్య

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 4 : తెలంగాణ నిరుద్యోగ పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడిగా మల్లయ్య నియమించారు. ఆదివారం సంఘం జిల్లాఅధ్యక్షుడు ఉమేశ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతోశ్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య అధ్యక్షుడిగా మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్‌లను నియమించారు. నిరుద్యోగులకు అండగా ఉంటూ వారి పక్షాన ప్రభు త్వం పైన పోరాడతామని నూతనంగా నియమితుడైన మల్లయ్య పేర్కొన్నాడు.